RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 327 పేజీలు - 04 వెల - 05/- గురువారం 8 ఆగష్టు 2024

# వినేశ్... నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్!

## రెజ్లర్ వినేశ్ ఫోగాట్ కు భారత ప్రధాన మంత్రి ఓదార్పు.!



ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ ఆగస్టు 07: పారిస్ ఒలింపిక్స్‌లోభారత రెజ్లర్ వినేశ్ ఫోగాట్ మహి ళల 50 కేజీల కేటగిరీలో ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ క్రమంలో భారత జట్టుకు మరో పతకం ఖాయం అయిందని అందరూ భావించారు. కానీ భారత్‌కు ఊహించని షాక్ తగిలింది. ఫైనల్ చేరుకున్న రెజ్లర్ వినేశ్ ఫోగాట్ పై అనర్హత వేటు పడింది. 50 కేజీల విభాగంలో పోటీ చేస్తున్న ఆమె 100 గ్రాములు అధిక భరువు ఉండటంతో అనర్హురాలిగా ప్రకటించినట్లు తెలుస్తుంది. అయితే వినేశ్ ఫోగాట్ డిస్క్వాలిఫై అయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. వినేశ్, నువ్వ చాంపియన్లకే చాంపియన్ అంటూ ఆయన ఎక్స్ అకౌంట్‌లో కామెంట్ చేశారు.వినేశ్.. నువ్వు ఛాంపియ న్లకే ఛాంపియన్! నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ ఎంతో బాధించింది.
దీన్ని వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ, ఈ బాధ నుంచి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ము తున్నా. సవాళ్లను ఎదిరిం చడం నీ నైజం. నీకు మేమం తా అండగా ఉన్నాం" అని మోదీ భరోసానిచ్చారు. వినేశ్ విషయంలో భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షు రాలు పీటీ ఉషతో ప్రధాని మోదీ ఫోన్లో మాట్లాడారు. అసలు ఏం జరిగిందో ఆయన అడిగి తెలుసు కున్నారు. అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం వద్ద తమ నిరసన వ్యక్తం చేయాలని పీటీ ఉషను మోదీ కోరినట్లు తెలుస్తోంది.







## జగన్ కు ఏదైనా జరుగుతే కూటమి ప్రభుత్వానిదే బాధ్యత.!

2లో



## హోం మంత్రి అనిత తో వైయస్ వివేక కూతురు..భేటీ.!

2లో



2లో

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బైరా దిలీప్.?

-నిన్నటి వరకు పీలా గోవింద్ పేరు..
ఇప్పుడు బైరా దిలీప్.. ఇద్దరిలో టీడీపీ విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవరు.?

# భూ రికార్డుల ప్రక్షాళన



2లో

## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు.. వెల్లడించిన మంత్రి పార్థసారథి

- ఎపిలో మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేత
- క్యూఆర్ కోడ్‌తో కూడిన పాస్‌పుస్తకాలు పంపిణీ
- త్వరలోనే గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు
- భూముల రీ- సర్వే పక్రియను పక్కన పెట్టాలని నిర్ణయం
- జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వేరాళ్ల తొలగింపు
- స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న నిబంధనకు చెల్లు
- మావోయిస్టులపై మరో ఏడాది నిషేధం విధింపు

# ఏపీలో పాత మద్యం బ్రాండ్లకు స్వాగతం.!



-గత ప్రభుత్వం మద్యం ఆదాయం కోసం అడ్డదారులు తొక్కింది.
-పాత బ్రాండ్లను తొక్కి పెట్టి కమిషన్ల కోసం కల్తీ మద్యం అమ్మింది.
-2019కి ముందున్న బ్రాండ్లను ఏపీలో అందుబాటులోకి తెస్తాం.
-ఉత్పత్తికి ముందుకొచ్చే కంపెనీలకు ప్రోత్సాహం అందిస్తాం.
-మద్యం ఎంఎన్‌సీ ప్రతినిధులతో సమావేశంలో
గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 07:
ప్రజల ప్రాణాలు హరిస్తున్న కల్తీ మద్యం బ్రాండ్ల నుండి విముక్తి కలిగించేలా త్వరలోనే మెరుగైన పాలసీతో ముందుకు వస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు %ఁ% ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సచివాలయంలో మద్యం తయారీ ఎంఎన్‌సీ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు**మిగతాది 2లో...**



# విచారణ ఆపకండి

## జగన్ అక్రమాస్తుల కేసులో సి.బి.ఐ కి.. సుప్రీంకోర్ట్ కీలక ఆదేశం.!

మిగతాది 2లో...

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు 07: ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ప్రారంభించాలని సీబీఐకి కోర్టుకు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది.వీలైనంత త్వరగా విచారణ పూర్తి కావాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఇప్పటికే తగిన ఆదేశాలు ఇచ్చామని జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం గుర్తుచేసింది.ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎంపీ రఘురామకృష్ణ రాజు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. తదుపరి విచారణను నవంబర్ నెలకు సుప్రీంకోర్ట్ వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై రెండుసార్లు ధర్మాసనం విచారణ జరిపింది. ఉదయం, మధ్యాహ్నం భోజనం విరామ అనంతరం విచారణ జరిపింది. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లోని అంశాలు షాకింగ్‌గా అనిపిస్తున్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో చెప్పిన అంశాలు ఆశ్చర్యకరమని అన్నారు. కేసులు ట్రయల్ ప్రారంభం కాకుండా... ఇన్ని కేసులు ఎలా ఫైల్ చేశారని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు.

# విచారణ ఆపకండి

ఆరుగురు జడ్జిలు మారిపోయారు, రిటైర్ అయ్యారని రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. కోర్టులో వచ్చిన ఆదేశాలు తప్పు అని, ఇంకో కోర్టులో ఇచ్చిన ఉత్తర్వులు తప్పు అంటూ కాలయాపన చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కోర్టుల ఉత్తర్వులు తప్పు అంటూ చేస్తున్న వ్యవహారానికి ట్రయల్‌కి సంబంధం లేదని వ్యాఖ్యానించారు.డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని, సాధారణ కార్యకలాపాలకు ఇది అడ్డంకిగా మారుతోందని రఘురామ కృష్ణరాజు తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టులో తాము కూడా అనేక పిటిషన్లు విచారించి డిశ్చార్జ్ చేస్తున్నామని, ఎలాంటి అడ్డంకి తమకు రావడం లేదని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు.

## జగన్ కు ఏదైనా జరుగుతే కూటమి ప్రభుత్వానిదే బాధ్యత.!




ఆంధ్ర ప్రగతి తాడేపల్లి ఆగస్టు 07: దేవాన్ష్‌కు ఆరుమంది సెక్యూరిటీని పెట్టారు, మరి జగన్‌కు భద్రత వద్దని ఎందుకంటున్నారు ? ఏదైనా జరిగితే కూటమి ప్రభుత్వానిదే బాధ్యత అని మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఏదైనా జరిగితే కూటమి ప్రభుత్వానిదే బాధ్యత అని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఎస్ఆర్‌సీ రిపోర్టు రాకుండానే వైఎస్ జగన్ సెక్యూరిటీని ప్రభుత్వం తీసేసిందని మండిపడ్డారు.జగన్ ఓడిపోయాడు.. కానీ చావలేదని స్వయంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడారని.. ఇలాంటి పరిస్థితుల్లోనే సెక్యూరిటీ కోసం కోర్టుకు వెళ్లామని చెప్పారు.వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 986 మంది సెక్యూరిటీ ఉన్నారని ప్రచారం చేశారని గుర్తుచేశారు. అప్పట్లో జగన్‌కు ఉన్నది కేవలం 139 మంది సెక్యూరిటీనే అని స్పష్టం చేశారు.భద్రత కుదింపుపై హైకోర్టులో జగన్ పిటిషన్, బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని రీప్లేస్ చేస్తామని తెలిపిన ఏపీ ప్రభుత్వం నారా లోకేశ్ కూడా జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. ఒక డొక్కు బుల్లెట్ ప్రూఫ్ కారు మాత్రమే ఇచ్చారని చెప్పారు. అలిపిరి ఘటన తర్వాత చంద్రబాబు ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ తెచ్చుకున్నారని అన్నారు. ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దాన్ని ఎవరూ తగ్గించమని కోరలేదని పేర్కొన్నారు.
మరి ఇప్పుడు వైఎస్ జగన్ సెక్యూరిటీని ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు.
హైదరాబాద్‌లో చంద్రబాబు ఇంటి ముందు ఇప్పటికీ ప్రవేశం లేదని ఆయన గుర్తుచేశారు. కానీ వైఎస్ జగన్ ఇంటి ముందు రోడ్డును తెరిచి జనాలను పంపిస్తున్నారని అన్నారు. చంద్రబాబు మనుమడు దేవాన్ష్‌కు కూడా ఆరుగురు సెక్యూరిటీని ఎలా పెట్టారని ప్రశ్నించారు. దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఏపీలో పాత మద్యం బ్రాండ్లకు స్వాగతం.!



. 2014-19 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని కేవలం ప్రైవేటు వ్యాపారంగా మాత్రమే భావించింది. దేశం మొత్తం లభించే బ్రాండ్లను ఏపీలో కూడా అందుబాటులో ఉంచింది. కానీ, 2019లో ప్రభుత్వం మారిన తర్వాత మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకుని ప్రజల ప్రాణాలు హరించాడు. అమ్మకాలకు, కొనుగోళ్లకు సంబంధమే లేకుండా ఆదాయం మొత్తాన్ని దారి మళ్లించారు. దేశమంతా డిజిటల్ పేమెంట్ల వైపు వెళ్తుంటే ఏపీలో మాత్రం క్యాష్ అండ్ క్యారీ విధానంలో మద్యం అమ్మకాలతో వేల కోట్లు లూటీ చేశారు. కల్తీ మద్యం తీసుకొచ్చి వేలాది మంది మరణాలకు, అనారోగ్యానికి కారమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ రెడ్డి చేసిన మద్యం అక్రమాలను త్వరలోనే బయటపెడతామం. అక్టోబర్ 1 నాటికి నతన మద్యం పాలసీని అందుబాటులోకి తీసుకొస్తాం. నాణ్యమైన మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొస్తాం. రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించేలా ముందుకొచ్చే కంపెనీలకు తోడుగా ఉంటాం. నాణ్యమైన మద్యం బ్రాండ్లను ఏపీకి తీసుకొచ్చేందుకు ముందుకు వచ్చిన కంపెనీ ప్రతినిధులకు ప్రభుత్వ పరంగా కావాల్సిన తోడ్పాటు అందిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బైరా దిలీప్.?

### -నిన్నటి వరకు పీలా గోవింద్ పేరు.. ఇప్పుడు బైరా దిలీప్.. ఇద్దరిలో టీడీపీ విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవరు.?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 07: టీడీపీ పార్టీ తరపున విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొత్త పేరు తెరపైకి వచ్చింది. బైరా దిలీప్‌చక్రవర్తిని తమ అభ్యర్థిగా టీడీపీ ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దిలీప్ అభ్యర్థిత్వానికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మద్దతు తెలుపినట్లు తెలుస్తోంది. కాగా గత పార్లమెంట్ ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ టికెట్ ను దిలీప్ కు ఇస్తారని ప్రచారం జరిగింది. నిన్నటి వరకు పీలా గోవింద్ పేరు వినిపించింది. ఇప్పుడు ఒక్కసారిగా బైరా దిలీప్ చక్రవర్తి పేరు తెర పైకి వచ్చింది.

## సీతారామపురం సుబ్బరాయుడు హత్య కేసులో

# ముద్దాయిలు అరెస్టు





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 07:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆదేశాలమేరకు, నంద్యాల డి.ఎస్.పి ఎన్. రవీంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షణలో షేక్ ఇస్మాయిల్. ఇన్స్పెక్టర్. ట్రాఫిక్ పిఎస్ I/C నంద్యాల రూరల్ సర్కల్ ఎస్ఐ మల్లికార్జున, బండిఆత్మకూర్ పోలీస్ స్టేషన్, సీసీ నాగార్జున రెడ్డి. 51 గోస్పాడు PS మరియు ఇతర ప్రత్యేక బృందాలుగా ఏర్పడి 03/04.08.2024వ తేదీ అర్ధరాత్రి 12.20 ఏ ఏ మ్ గంటల సమయం లో పసుపులేటి సుబ్బరాయుడు వయస్సు 68 సంవత్సరాలు S/O జమాలయ్య ను కత్తులతో, రాళ్ళతో కట్టెలతో ఇనుప రాడ్ల తో దాడి చేసి కొట్టి తీవ్రమైన రక్త గాయాలు కలుగజేసి చంపి నటువంటి టీడీపీ పార్టీ అదే గ్రామానికి చెందినటువంటి బుడ్డా రెడ్డి శ్రీనివాస రెడ్డి వర్గానికి చెందినటువంటి 11 మంది ముద్దాయిలను హత్య కేసులో 07.08.2024వ తేదీ ఉదయం 09.45 గంటలకు, నంద్యాల-చాపిరేవుల రోడ్ లో చాపిరేవుల అండర్ పాస్ దగ్గర అరెస్టు చేసినాము. హత్యకు ఉపయోగించినటువంటి మూడు కత్తులు, మూడు కట్టెలు, రెండు సెల్ ఫోన్ లను, స్కోడా కంపెనీకి చెందిన కారు నంబర్ ఏపీ21 ఏ ఎం3333 మరియు పార్చునర్ కంపెనీకి చెందిన కారు నంబర్ ఏపీ 404251 లను, సీజ్ చేయడ మైనది. మిగతా ముద్దాయిలను అదుపు లోకి తీసుకోవడానికి ప్రత్యేక బృందాలు పనిచేయుచున్నాయి.

1. బుడ్డా రెడ్డి ప్రభాకర్ రెడ్డి వయస్సు 54 సంవత్సరములు 5/0 బుడ్డా రెడ్డి (ఏ2)
2. వంగాల లక్ష్మి రెడ్డి. వయస్సు 60సం.లు. తండ్రి: లక్ష్మి రెడ్డి (ఏ 3)
3. వంగాల పుల్లారెడ్డి వయస్సు 55 సం.లు తండ్రి: వెంకట రెడ్డి (ఏ 4).
4. బుడ్డా రెడ్డి గారి లక్ష్మి నాగశేఖర్ రెడ్డి ఏ కుంటి శేఖర్ రెడ్డి. వయస్సు 43 సం.లు తండ్రి ప్రతాప్ రెడ్డి (ఏ 5).
5. తాలూరి శ్రీనివాసులు ఏ దుబ్బ శ్రీను వయస్సు 41 సం.లు తండ్రి పెద్ద వెంకటేశ్వర్లు (ఏ 7)
6. పెరుమాళ్ల వెంకటరమణ ఏ డీలర్ రమణ వయస్సు 45 సం.లు తండ్రి: లేట్ ఓబులేసు (ఏ 9)
7. మైలాపురం రామచంద్ర రెడ్డి, వయస్సు 50సం.లు. తండ్రి లేట్ వెంకి రెడ్డి, (ఏ 10)
8. దూదేకుల బాల హుసేని, వయస్సు 36 సం.లు. తండ్రి లేట్ పెద్ద బాబయ్య (ఏ 11)
9. జిల్లెల్ల బాస్కర్. వయస్సు 64సం.లు తండ్రి లేట్ పెద్ద సుబ్బరాయుడు, (ఏ 12)
10. గని రంగస్వామి. వయస్సు 48 సం.లు. తండ్రి లేట్ రంగన్న (ఏ 13)
11. వంగాల ఈశ్వర్ రెడ్డి, వయస్సు 46సం.లు తండ్రి లేట్ నరసింహ రెడ్డి (ఏ 14) అందరిది సీతారామపురం గ్రామం. మహానంది మండలం.

## హెూం మంత్రి అనిత తో వైయస్ వివేక కూతురు..భేటీ.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 07: తన తండ్రి హత్య జరిగిన ఐదేళ్లు దాటినా ఇంకా న్యాయం జరగకపోవడంతో ఆమె అలుపెరగని పోరాటం చేస్తోంది. తన తండ్రిని హత్య చేసిన హంతకులకు శిక్షపడేలా న్యాయస్థానంలో పోరాటం చేస్తూనే రాజకీయంగానూ పోరాటం చేస్తున్నారు.ఆమెనే వైఎస్ వివేకానందా రెడ్డి కుమార్తె నర్రా సునీతా రెడ్డి. తన తండ్రి హత్యపై సునీత మరో ముందడుగు వేశారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ సహాయం కోరారు. ఈ సందర్భంగా ఏపీ హెూం మంత్రిని కలిసి తన తండ్రి హత్యపై విచారణ త్వరితం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఈ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.
అమరావతిలోని సచివాలయంలోని రెండో బ్లాక్‌లో హెూం మంత్రి వంగలపూడి అనిత ఛాంబర్‌లో బుధవారం వైఎస్ వివేకానంద రెడ్డి కూతురు సునీత కలిశారు. తన తండ్రి హత్య కేసు విషయమై హెూంమంత్రి అనితతో మాట్లాడారు. తన తండ్రి హత్య కేసులో జరిగిన అన్యాయాన్ని మంత్రికి ఆమె వివరించారు. వివేకా హత్య అనంతరం హత్య వెనక జరిగిన పరిణామాలన్నీ పూసగుచ్చినట్లు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గత ప్రభుత్వంలో ఈ కేసుపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుందో గుర్తు చేశారు.వైఎస్ వివేకాను హత్య చేసిన నిందితులకు గత ప్రభుత్వం అండగా నిలిచిందని హెూంమంత్రికి సునీత తెలిపారు. గత ప్రభుత్వంలో పోలీసులు కూడా కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తూ నిందితులకు అండగా నిలిచారని వివరించినట్లు సునీత తెలిపారు. వైఎస్ వివేకా హత్య కేసుపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విచారణ సమయంలో కేసును నీరుగార్చేలా వ్యవహరించారని.. అన్నిటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీబీఐ అధికారులపై తప్పుడు కేసుతో పాటు సాక్షులను బెదిరించారని హెూంమంత్రికి వివరించారు. తన తండ్రి కేసులో న్యాయం కావాలని సునీత కోరారు.

### హెూంమంత్రి భరోసా

వైఎస్ వివేకా హత్యపై సునీత చెప్పిన విషయాలను విన్న అనంతరం హెూంమంత్రి అనిత సానుకూలంగా స్పందించారు. కేసు సీబీఐ విచారణలో ఉండడంతో ఆ కేసు విచారణకు ప్రభుత్వం పూర్తి సహకరిస్తుందని హెూంమంత్రి హామీ ఇచ్చారు. దోషులకు శిక్ష పడేలా చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని.. తప్పు చేసిన పోలీసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని సునీతకు మంత్రి భరోసా ఇచ్చారు. కాగా తండ్రి హత్యపై సునీత రాజకీయంగా.. న్యాయపరంగా పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే.

### ఐదేళ్లుగా పోరాటం

వైఎస్ వివేకా 15 మార్చి 2019లో హత్యకు గురవగా ఇంకా విచారణ కొనసాగుతోంది. ఈ హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ప్రధాన హస్తం ఉందని మొదటి నుంచి సునీత ఆరోపిస్తున్నారు. అతడిని అరెస్ట్ చేయాలని బహిరంగంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. హైకోర్టు, సుప్రీంకోర్టులో కేసు వేయగా.. ప్రస్తుతం వైఎస్ వివేకా హత్య కేసు సీబీఐ పరిధిలో ఉంది. ఆ కేసు విచారణ కొనసాగుతోంది. ఈ కేసు విషయమై తన సోదరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బహిరంగ యుద్ధం ప్రకటించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అతడికి వ్యతిరేకంగా ఉద్యమం చేశారు.

### రాజకీయంగానూ...

ఇక తన సోదరి వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీలో సునీత తిరిగారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన అవినాశ్‌కు వ్యతిరేకంగా ఎన్నికల ప్రచారంలో సునీత ప్రచారం చేసిన విషయం తెలిసిందే. ఊరూరా తిరిగి తన తండ్రి హత్య విషయాన్ని ప్రజలకు వివరించారు. తనకు న్యాయం చేయాలని ఒక ఆడబిడ్డగా.. మహిళగా కొంగు చాటు అడుగుతున్నట్లు చెప్పడం అందరినీ ఆలోచింపజేసింది. ఇప్పుడు ఏపీలో కూటమి ప్రభుత్వం రావడంతో వైఎస్ వివేకా హత్య కేసులో పురోగతి వచ్చే అవకాశం ఉంది. ఇదే విషయమై సునీత హెూంమంత్రిని కలిశారు. మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి.

## భూ రికార్డుల ప్రక్షాళన

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 07:
ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. రాష్ట్ర సచివాలయంలో క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు తెలిపారు. రాష్ట్రంలోని మత్స్యకారుల జీవనప్రమాణాలు మెరుగుపడాలన్న ఉద్దేశంతో చెరువులను నామమాత్రపు లీజుతో మత్స్యకార సహకార సొసైటీలకు కేటాయించేవారని, కానీ గత ప్రభుత్వం నెల్లూరు జిల్లాలో 25,360 హెక్టార్లలో చేపల చెరువులను బహిరంగ వేలానికి అనుమతి ఇస్తూ రెండు జీవోలు తీసుకువచ్చారని ఆరోపించారు. తద్వారా పేద మత్స్యకారులకు తీవ్ర నష్టం కలుగజేసిందని అన్నారు. దీనిపై మత్స్యకార సంఘాలు, ప్రజా సంఘాలు కోర్టులకు కూడా వెళ్లాయని తెలిపారు. ఇప్పుడు ఆ రెండు జీవోలను రద్దు చేయాలని క్యాబినెట్ భేటీలో నిర్ణయించామని, గతంలో ఉన్న మాదిరే మత్స్యకార సహకార సొసైటీలకు నామమాత్రపు లీజుతో కేటాయిస్తామని మంత్రి పార్థసారథి వివరించారు. ఇక, దేశంలో సంతాన సాఫల్య రేటు తగ్గిపోతోందని చాలా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని, ప్రపంచ గణాంకాలను, జాతీయ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటే ఏపీలో సంతాన సామర్థ్య రేటు తక్కువగా ఉందని మంత్రి పార్థసారథి తెలిపారు. "జాతీయ స్థాయిలో సంతానోత్పత్తి సామర్థ్య రేటు 2.1 గా ఉంటే, అది ఏపీలో 1.5గా ఉంది. ఈ పరిస్థితుల్లో జనాభా నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఏపీలో యువ జనాభా తగ్గిపోయే ప్రమాదం నెలకొంది. ఈ సమస్య అంతర్జాతీయంగా కూడా ఉంది. కొన్ని దేశాలు వయోవృద్ధులతో నిండిపోయి ఓల్డ్ ఏజ్ హెూమ్స్ గా మారిపోతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తగ్గిపోతోందన్న గణాంకాలను కూడా నేటి క్యాబినెట్ సమావేశంలో చర్చించాం. దీనిపై విస్తృతస్థాయిలో చర్చించాల్సిన అవసరం ఉందని గుర్తించాం. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం కలిగి ఉన్న వారు మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొనరాదని గతంలో చేసిన చట్ట సవరణల రద్దుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో కూడా ఇటువంటి నిబంధనే ఉంది. దీన్ని కూడా ఎత్తివేసేందుకు నిర్ణయించాం" అని వివరించారు. నేటి క్యాబినెట్ సమావేశంలో భూముల రీసర్వేపై రెవెన్యూ శాఖ నోట్ సమర్పించింది. రీ సర్వే వల్ల ఉత్పన్నమైన వివాదాలపై మంత్రివర్గం చర్చించింది. జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వే రాళ్లను ఏం చేయాలనే అంశంపై చర్చించారు. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించాలని మంత్రులు సూచించారు. బొమ్మల పిచ్చితో గత ముఖ్యమంత్రి రూ.700 కోట్లు దుబారా చేశారని మంత్రులు విమర్శించారు. రీసర్వేతో భూ యజమానుల్లో ఆందోళనలు పెరిగి, గ్రామాల్లో వివాదాలకు దారితీస్తాయని పేర్కొన్నారు.

## ఏపీ క్యాబ్‌లను అడ్డుకోవద్దు.. టీ క్యాబ్ డ్రైవర్లకు పవన్ రిక్వెస్ట్.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 07:
హైదరాబాద్‌లో నడుస్తోన్న క్యాబ్ డ్రైవర్లు మానవత్వం చూపాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఏపీ క్యాబ్ డ్రైవర్లు పవన్ కల్యాణ్?ను కలిశారు. హైదరాబాద్‌లో తాము క్యాబ్?లను తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు అడ్డుకుంటున్నారని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. ఏపీకి చెందిన 2 వేల మంది హైదరాబాద్‌లో క్యాబ్‌లు నడుపుకుంటున్నారని.. వారంతా రోడ్డున పడే అవకాశం ఉందని పవన్ అన్నారు.
ఏపీ రాజధాని నిర్మాణం పూర్తి కాగానే వారంతా ఇక్కడే క్యాబ్‌లు నడిపించుకుంటారన్నారు. ప్రస్తుతం ఏపీ క్యాబ్‌లు నేషనల్ పర్మిట్లు కలిగి ఉన్నాయని.. తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు సహకరించాలని కోరారు. ఈ విషయాన్ని రేవంత్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని క్యాబ్ డ్రైవర్లకు పవన్ భరోసా ఇచ్చారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

గురువారం 8 ఆగష్టు 2024

# గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే

## వైస్సార్ నగర్ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**-38వ వార్డు వైయస్సార్ నగర్ సమస్యల వలయంలో కూరుకుపోయింది.**

**-నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**









ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 07:
నంద్యాల టౌన్ 38 వార్డు వైస్సార్ నగర్ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలైన కనీస డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, కాలువల నిర్మాణం లేక మురికినీరు ఇళ్లలోకి ప్రవహిస్తుండటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. ఈ సందర్భంగా వార్డు పర్యటనలో భాగంగా 38 వార్డ్ వైయస్సార్ నగర్ కు విచ్చేసిన ఎన్ఎండి ఫిరోజ్ గారికి వార్డు ప్రజలు,టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ "మన ఊరు మన బాధ్యత" అను నినాదంతో 38 వ వార్డు నందు ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకునేందుకే వార్డు పర్యటన నిర్వహించడం జరిగిందన్నారు. 20 ఏళ్ళ నుండి నంద్యాలలో శిల్పా కుటుంబం అధికారంలో ఉంటూ ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసి అర్బన్ స్లమ్ ఏరియాగా మార్చేసిందని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విఫలమవ్వడంతో వార్డు ప్రజలు నరకాయతన అనుభవిస్తున్నారని, పేదలకు అందాల్సిన ఇళ్ల పట్టాలను శిల్పా కుటుంబం తన పార్టీ నాయకులకు కార్యకర్తలకు, సెక్యూరిటీ గార్డులకు, ఇంట్లో పనిచేసే వారికీ కేటాయించి పేద ప్రజల నోట్లో మట్టికొట్టారని అన్నారు. ఎన్ఎండి ఫిరోజ్ వార్డు మొత్తం కలియతిరిగి బూరుద నీళ్లలో దిగి ప్రతి ఇంటి గడపకు వెళ్లి వారి సమస్యలను నేరుగా చూసి చలించిపోయారు. ఎక్కడ చూసిన మురుగునీరు, కంప చెట్లు, రోడ్లు లేక, వీధి దీపాలు లేక,విషసర్పాలు పాములు తిరుగుతున్నాయని ప్రజలు ఫిరోజ్ కి తెలియజేశారు . ఎన్ఎండి ఫిరోజ్ గారు ఏళ్ళతరబడి అక్కడ నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరిస్తామని చెప్పారు. అదేవిధంగా రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం కోసం మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి దృష్టికి తీసుకువచ్చి త్వరలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీనిచ్చారు. ఎన్ఎండి ఫిరోజ్ ఎన్నికల అనంతరం వారి తండ్రి ఎన్ఎండి ఫరూక్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయినా తర్వాత ప్రజల్లో తిరుగుతూ వర్షం పడుతున్న ఆగకుండా బూరుదలో సైతం దిగి ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకొని ఫిరోజ్ పరిష్కరిస్తానని హామీనివ్వడంతో 20 ఏళ్ళ నుండి నెలకొన్న తమ సమస్యలను పరిష్కారం అవ్వబోతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేరెడ్డి శివనాగిరెడ్డి, తాటికొండ బుగ్గరాముడు , ప్రసాద్ రెడ్డి , అనిల్ కుమార్ సింగ్ , గౌస్ , సౌభాగ్యవతి , ఆన్సర్ , రాఘవేంద్ర , కోటీశ్వరుడు , పబ్బతి శివకుమార్ , తాటికొండ మహేష్ , అరుణాచలం ప్రసాద్ రెడ్డి , కౌన్సిలర్ నాగార్జున, కౌన్సిలర్ జైనాభి , గుల్లి , ఖలీల్ , షబ్బీర్ , పబ్బతి రాము , పబ్బతి రాజు, మల్లెపోగు సురేష్ , అశోక్, లక్ష్మణ్ నాయక్, బాలు నాయకు, దేవదాసు, వడ్డే నాగేంద్ర, డేను నాయక్, బద్రి నాయక్, సుబ్బయ్య, శంకర్ నాయక్ మరియు మున్సిపాలిటీ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి.

**-పాతబడిన హాస్టల్ భవనాలకు నూతన భవనాలు నిర్మించాలి.**

**-ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలి.**

**-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి.**

**-జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి.**

**-పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 07:
నంద్యాల పట్టణంలో ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయంలో నంద్యాల పట్టణ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంపిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్

మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు కనీసం విద్యార్థులకు మరుగుదొడ్లు గాని స్నానపు గదులుగాని లేనటువంటి పరిస్థితి జిల్లాలో నెలకొంది అన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 100కు పైగా ప్రభుత్వ హాస్టల్స్ ఉంటే దాదాపు 70% హాస్టల్లో పాతబడినటివి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే విద్యార్థుల ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని హాస్టల్ విద్యార్థులకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ఎనిమిది నెలల నుంచి ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అనుగుణంగా హాస్టల్ గదులు పెంచాలని విజ్ఞప్తి చేశారు.. ప్రభుత్వ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న వార్డెన్ ట్యూటర్ అటెండర్ కమాటి కుక్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి విద్యార్థులను పెంచేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. డిగ్రీ అడ్మిషన్లు ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని తెలిపారు ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల జూనియర్ డిగ్రీ కేజీబీవీపీ గురుకుల మోడల్ స్కూల్లో విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర సిబ్బంది పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. విద్యార్థులకు పెద్దపీట వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ నాయకులు చందు,ధను,హరి,కిరణ్,నాయక్ పాల్గొన్నారు.

## ఐరా ఫర్నిచర్ షాప్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 07:**
నంద్యాల పట్టణంలోని ప్రథమ నంది దగ్గర అన్నపురెడ్డి ప్రదీప్ ఏర్పాటుచేసిన ఐరా ఫర్నిచర్ షాపును నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించడం జరిగింది. అనంతరం ఫిరోజ్ మాట్లాడుతూ.. యువత చెడు దారులు పట్టకుండా తమ సొంత కాళ్లపై తాము నిలబడేలా వ్యాపారాలు చేయాలని కోరారు . అలాగే తెలుగుదేశం ప్రభుత్వం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు కూడా అందజేస్తుందని తెలియజేశారు. అనంతరం ఐరా ఫర్నిచర్ షాప్ యజమాని ప్రదీప్ వారి బృందం ఫిరోజ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.

## మహిళా వైద్యుల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 07:
తల్లిపాల వారోత్సవాల ముగింపు రోజైన బుధవారం నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం, మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాసనగర్ , ఆత్మకూరు బస్టాండ్ అర్బన్ హెల్త్ సెంటర్ లలో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత, పాలు పట్టే విధానంపై కరపత్రాలు, పోస్టర్లు విడుదల చేసి పంపిణీ చేయడానికి అర్బన్ హెల్త్ సెంటర్లలో ఉంచారు. సమావేశానికి హాజరైన గర్భిణీ స్త్రీలు, బాలింతలకు మహిళా వైద్యులు తల్లిపాల విశిష్టత, పాలు పట్టే విధానం గురించి వివరించారు. పండ్లు, బేబీ కిట్స్ పంపిణీ చేశారు. రెండు కేంద్రాలలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి,ఉపాధ్యక్షురాలు డాక్టర్ మాధవి, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నర్మదా, మిషన్ పింక్ హెల్త్ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి,అధ్యక్షురాలు డాక్టర్ అరుణ కుమారి, ఐఎంఏ నంద్యాల కార్యవర్గ సభ్యులు డాక్టర్ సునీత, డాక్టర్ శిల్ప ,డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ ధనలక్ష్మి ,డాక్టర్ తనూజ ,డాక్టర్ రాధిక, డాక్టర్ రజని పాల్గొన్నారు.

## మహనీయులను ఎల్లవేళల స్మరించుకోవాలి

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 07: ఆగష్టు 7 న జాతీయ గీతం రచయిత శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో జాతీయ గీతం రచయిత శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులనుసమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్ 1861 మే 7 వ తేదీన దేవేంద్రనాథ ఠాగూర్, శారదాదేవి లకు జన్మించాడు. ఈయన తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి గా పేరుగాంచిన మహానుభావులు శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ గారు. రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలున్నవాడు. దేశభక్తి గీతాలను పాడాడు. రవీంద్రనాథ్ ఠాగూర్ వ్రాసిన "జనగణమణ" ను జాతీయ గీతంగా ప్రకటించారు. రచయితగా, సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా ,గొప్ప మానవతావేత్తగా ఠాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. మాతృభూమి, మానవసంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న
విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 1941 ఆగష్టు 7న మరణించాడు. ఇటువంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటూ దేశంలోని విద్యార్థులందరూ సమాజ సేవ లో భాగస్వాములై దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో శ్రీరంగాపురం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం.

**-ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ నంద్యాల సుబ్బమ్మ.**




ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 07:
ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో రుద్రవరం మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారు. బుధవారం గ్రామ సర్పంచ్ నంద్యాల సుబ్బమ్మ, టిడిపి నాయకుడు మాజీ సర్పంచ్ నంద్యాల నారాయణరెడ్డి మాట్లాడుతూ నంద్యాల డిపో నుంచిమహదేవపురం ,కోటకొండఎల్లా వత్తుల ,కే కొత్తూరు టీ కొట్టాల, గ్రామాల ప్రజల సౌకర్యం కోసము ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బస్సు సౌకర్యం కల్పించారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## శ్లోకాలు, కవితా గానం పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 07:
కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో,నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ ల సంయుక్త సహకారంతో దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈనెల 1వ తేదీ నుండి పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్న పోటీలలో భాగంగా బుధవారం నిర్వహించిన సంస్కృత శ్లోకాలు, కవితా గానం, అంశం ప్రకటించిన వెంటనే జరిపిన వక్తృత్వపు పోటీలలో విద్యార్థులు విశేషంగా పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, కళారాధన యోజన విభాగం అధ్యక్షులు రంగనాథ్ నిర్వాహకులు మజీద్, హర్ష, కిషోర్ పోటీలను పర్యవేక్షించగా, వివిధ పోటీలకు రమణమూర్తి, ప్రసాద్, శివరామిరెడ్డి,శేష ఫణి, మా భాష న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## అసాంఘిక కార్యక్రమాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఆంధ్రప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 07:
నంద్యాల జిల్లాలో జిల్లా విభజన తద తరం దోపిడీలు దొంగతనాలు దౌర్జన్యాలు. హత్యలు. లాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న పోలీసు అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో మరింత ఎక్కువైనాయని వీటికి అడ్డుగట్టు వేయాలంటే జిల్లా ఉడటాధికారులు మౌనం వీడి కఠినమైన చర్య లు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు. డిమాండ్ చేశారు.పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో గతంలో జిల్లా విభజన అనంతరం ముఠా కక్షలతో హత్యలు. దోపిడీలు దొంగతనాలు. రౌడీ షీటర్లు




దౌర్జన్యాలుఎక్కువైనాయనిపోలీస్ కానిస్టేబుల్ సురేంద్ర హత్య హత్యతోపాటు జిల్లాలోని అనేక నియోజవర్గ ప్రాంతాలలో ముఠా కక్షలతో ఒకరి మీద ఒకరు దాడులు చేసుకుంటున్న పోలీసులు అలసత్యంతో మితి మీరిపోవడం జరుగుతున్నాయని విమర్శించారు.జిల్లాలో ప్రభుత్వం మారిన తర్వాత రాజకీయ కక్షలు మరింత పెరిగినాయని. ముచ్చుమర్రి గ్రామంలో వాసంతిని చిన్నారి పైన అత్యాచారం హత్య జరిగి దాదాపు నెలలు గడుస్తున్న ఇంతవరకు పాప జాడ కనిపెట్టడంలో వైఫల్యం చెందడం. మహానంది మండలం సీతారాంపురం గ్రామంలో సుబ్బరాయుడు అనే వ్యక్తిని దారుణంగా హత్య చేయడము రౌడీషీటర్ సాయి దారుణంగా హత్య గావించబడడం ఎస్. డి ఆర్ పబ్లిక్ స్కూల్ వద్ద విద్యార్థులపై దాడులు జరగడం లాంటి అసాంఘిక కార్యక్రమాలు రోజురోజు పెరగడంతో జిల్లాలో ఉన్న ప్రజలు భయభ్రాంతంతో గురవుతున్నారని జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణా రాజకీయ ఒత్తిళ్లకు గురవుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు.ఇప్పటికైనా జిల్లాలో జరుగుతున్న పరిణామాల పైన సీరియస్ దృష్టి పెట్టి అసాంఘిక కార్యక్రమాల పైన ఉక్కు పాదం మోపి జిల్లా ప్రజలను ప్రశాంతంగా ఉండేటట్టుగా చూడాలని జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు తెలిపారు.

## 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలు ఇవ్వండి.

### -జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్ట్ 07:
జిల్లాలోని రైతాంగం 75 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని వ్యవసాయ రంగాన్ని మరింత విస్తరించేందుకు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తీవ్ర కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా వ్యవసాయం, ఉద్యానం, ఇరిగేషన్, పరిశ్రమలు, అటవీ, మైనింగ్, నీటి వనరులు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఎనర్జీ, పశు సంవర్ధకం, మత్స్య శాఖ, తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల సదస్సులో 100 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేశారని ఈమేరకు జిల్లాలో ప్రాధాన్యత రంగాలకు సంబంధించిన అన్ని శాఖలకు వంద రోజుల్లో చేపట్టాల్సిన పనులపై నివేదికలు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి 2.3 లక్షల హెక్టార్లలో మాత్రమే రైతులు సాగు చేసుకుంటున్నారని పంటన విత్తు విస్తీర్ణాన్ని 3 లక్షల హెక్టార్లు పెంచేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకొని సాధించేందుకు కృషి చేయాలన్నారు. కొంతమంది రైతులు ఒక పంటకే పరిమితమవుతున్నారని రెండు, మూడు పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. రైతులు ప్రోటీన్లతో కూడిన వరి నాట్లను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. అధునాతన వ్యవసాయ పద్ధతులు వినియోగించి రైతులకు ఖర్చులు తగ్గిస్తూ ఉత్పాదకత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష ఎకరాలలో సాంప్రదాయ సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు అవసరమయ్యే ఇన్పుట్లను సకాలంలో సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల పట్టణంలో ఉన్న సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ లో మరమ్మత్తులకు అవసరమయ్యే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. జిల్లాకు కేటాయించిన 27 వేల సిసిఆర్సి కార్డులు విఆర్ఓ నుండి ప్రతి రైతు చేతికి వెళ్లడంతో పాటు పంట రుణాలు కూడా త్వరితగతిన మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశానికి సంబంధించి ఫైల్ సర్క్యులేట్ చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కంప్యూట్రైజేషన్ చేసి సామర్థ్యాన్ని పెంచడంతోపాటు నాబార్డ్ సహకారంతో రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సంఘాల గోడౌన్లను త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత సహకార సంఘాలకు అప్పగించాలన్నారు.
పశు వైద్య సంచార వాహనాలను రైతుల ముంగిటకు తీసుకువెళ్లి పశు వైద్య చికిత్సలు అందించే కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని పశు సంవర్ధక శాఖ జెడిని ఆదేశించారు. పశుసంపదకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయాలన్నారు. అవసరమైన ప్రదేశాల్లో పశుగ్రాస విత్తనాలను వేసి పంట ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్న నేపథ్యంలో నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.
2500 హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్యానికి సంబంధించి పరికరాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఏపీఎంఐపి పిడిని ఆదేశించారు. ఎరువులు క్రిమిసంహారక మందులను కూడా డ్రిప్ పరికరాల ద్వారా వేసే ప్రక్రియను రైతులలో అవగాహన కలిగించాలన్నారు. బిందు తుంపర్ల సేద్య నిర్వహణపై రైతులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు వందరోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టాలన్నారు.పండ్ల తోటల పెంపకంలో భాగంగా మహానంది సుగంధ అరటికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పండ్ల ఉత్పత్తి, అరటి పౌడర్ తయారు చేయడంతో పాటు మార్కెటింగ్ కు అవసరమయ్యే ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగును పెంచడంతోపాటు జిల్లాలో కేంద్రంలో నర్సరీ ప్లాంటును ఏర్పాటు చేయాలన్నారు. పాణ్యం లో ఉన్న ప్రైవేటు నర్సరీ యజమానులతో ఆధునిక పద్ధతుల ద్వారా మామిడి మొక్కలను అంటుకట్టే కార్యక్రమంపై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న ఐదు రిజర్వాయర్లు, 124 ట్యాంకులలో చేపల ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. కాల్ రొయ్య, కొర్రమీను మైనర్ ఇరిగేషన్ చెరువులలో ఉత్పత్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. చేపల మార్కెట్ నిర్మాణానికి కూడ చర్యలు తీసుకోవాలని సూచించారు.
వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. జిల్లా అధికారులందరినీ అటవీ ప్రాంతంలో ఆహ్లాదకరమైన ప్రదేశానికి తీసుకెళ్లి వన మహోత్సవ భోజన ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ ప్రాంతంలో ట్రెంచ్ లు త్రవ్వేందుకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలన్నారు. నంద్యాల పట్టణంలో నగర వనాన్ని ఏర్పాటు చేసేందుకు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు.శ్రీశైల జలాశయ వెనుక జలాలను సమర్థవంతంగా వినియోగించుకొని అన్ని రిజర్వాయర్లు, సాగునీటి చెరువులను నింపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. 80 శాతం మేర పూర్తయ్యి ప్రారంభానికి అనువుగా ఉన్న ప్రాజెక్టులు, నీటి వనరులకు అవసరమయ్యే నిధులకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పిస్తే ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు.
ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మైనింగ్ ఏడి ని ఆదేశించారు. జిల్లాలోని కొత్త సిమెంటు పరిశ్రమలకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. 331 కోట్ల రెవెన్యూ లక్ష్యాన్ని సాధించే దిశలో వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ ఇసుక, మట్టి రవాణ నియంత్రణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో మూతపడిన 160 సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల పునఃస్థాపనకు చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల పట్టణంలో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆళ్లగడ్డ,డోన్ పట్టణాలలో కూడా ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు.
ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద రాయితీపై సోలార్ రూఫ్ టాప్ నిర్మాణానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఎనర్జీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ సోలార్ కిందికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు అవసరమైన ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై 96 కేసులు నమోదు.

**-మోటార్ వెహికల్ చట్టం ఉల్లంఘించిన వారిపై 185 కేసులు నమోదు 78,135 రూపాయల జరిమాన.**
**-పేకాట ఆడుచున్న 09 మందిపై కేసు నమోదు 11,400 రూపాయలు స్వాదినం.**
**-జిల్లాలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 03 వాహనాలు సీజ్ చేసి 34 టన్నుల ఇసుక స్వాదినం.**
**-నాటుసారాయి అమ్మేవారిపై 05 కేసులు నమోదు 150 లీటర్ల సారాయి స్వాదినం.**
**-డిపిఎల్ కేసులు 03 నమోదు 13.10 లీటర్ల మద్యం స్వాదినం.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 07:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లాలో నేరానివారనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్,ఎన్ఫోస్మెంట్ పనులు జరగాలని ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో అన్నీ పోలీసు స్టేషన్ పరిదులలో పోలీసు అధికారులు మట్కా,జూదము,అక్రమ మద్యం,ఇసుక ,డ్రంకన్ %డ% డ్రైవ్,రోడ్డు ప్రమాదాల నివారణకు మోటార్ విహికల్ ఆక్ట్ ను కట్టుదిట్టంగా అమలు చెయ్యడం మొదలగు వాటిని ముమ్మరం చేశారు.



ఇందులో భాగంగా జిల్లాలో నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీసు స్టేషన్ పరిధిలలో గల అదికారులు వారి సిబ్బంది సహాయంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టగా మొత్తం 07 కేసులు నమోదు కావడం జరిగింది. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా 96 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడం జరిగింది.జిల్లాలో మోటార్ వెహికల్ చట్టం అమలుచేస్తు 185 కేసులు నమోదు చేసి 78,135/- రూపాయలను జరిమాన విదించడం జరిగింది. నంద్యాల జిల్లా ధోన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని మున్సిపల్ కార్యాలయం వెనుక పేకాట ఆడుతున్నట్లు ధోన్ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు విషయం తెలుసుకున్న సబ్ – ఇన్స్పెక్టర్ శరత్ కుమార్ తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని పేకాట ఆడుతున్న09 అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 11,400/- రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చెయ్యడం జరిగింది.జిల్లా అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో ఎస్ సి బి మరియు సివిల్ పోలీసుల అదికారుల ఆద్వర్యంలో నాటు సారాయి అమ్మే వ్యక్తులపై దాడులుచేసి 05 కేసులు నమోదు చేసి 150 లీటర్ల సారాయిని స్వాదినం చేసుకోవడం జరిగింది.ఇందులో 03 డి పి ఎల్ కేసులలో 13.10 లీటర్లు మద్యంను స్వాదినం చేసుకోవడంతోపాటు 700 లీటర్ల బెల్లం ఊటను ద్వంశం చెయ్యడం జరిగింది.అంతేకాక అక్రమంగా ఇసుక తరలిస్తున్న నలుగురి వ్యక్తులపై కేసు నమోదు చేసి 03 వాహనాలను సీజ్ చేసి 34 టన్నుల ఇసుకను స్వాదినం చేసుకోవడం జరిగింది.

## జిల్లా అభివృద్ధికి వేగవంత చర్యలు తీసుకోండి.

### -వందరోజుల ప్రణాళిక లక్ష్యాలు ఇవ్వండి.

### -జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 07:
ప్రజల కోసం పనిచేస్తున్నాం... ప్రజలు కట్టే పన్నులతో జీతాలు చేసుకుంటున్నాం... ప్రతి జిల్లా అధికారి బాధ్యతాయుతంగా పనిచేసే జిల్లా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యము, సంక్షేమం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రెవెన్యూ, ఉపాధి హామీ టూరిజం తదితర శాఖలపై అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాధికారులు ప్రజా ఫిర్యాదులను వినయంగా స్వీకరించడంతో పాటు నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జవాబుదారీతనంతో పని చేయాలన్నారు. వారంలో మూడు లేదా నాలుగు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లా అభివృద్ధికి అవసరమయ్యే చర్యలను వేగవంతంగా తీసుకోవాలన్నారు. వందరోజుల్లో చేయగలిగే పనులకు ప్రణాళిక రచన ప్రతిపాదనలు ఇచ్చి... ఆ మేరకు పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జిల్లా అధికారులు వచ్చామా... వెళ్ళామా అన్న రీతిలో కాకుండా నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకొని టైం మేనేజ్మెంట్ ప్రకారం పనులు చేసుకోగలిగే స్థితిలో ఉండాలన్నారు. 100 రోజుల్లో చేయగలిగేవి, సంవత్సర కాలంలో చేయగలిగేవి, ఐదు సంవత్సరాల్లో ఏం చేయగల్గుతామనే అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో నంద్యాల జిల్లా మొదటి స్థానాల్లో నిలిపేందు అధికారులు కృషి చేయాలన్నారు.జిల్లాలో సెక్స్ రేషియో, కాల్ సెంటర్, ఫీడర్ అంబులెన్స్, రక్తహీనత నివారణ, ప్రాథమిక సామాజిక ఆరోగ్య





కేంద్రాల్లో మెనూ ప్రకారం పేషెంట్లకు ఆహార పదార్థాల పంపిణీ తదితర అంశాలను వందరోజుల ప్రణాళికలో పొందుపరచాలని డి ఎం హెచ్ ఓ, డి సి హెచ్ లను ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్య సేవలు పూర్తిస్థాయి అమల్లోకి రావాలన్నారు. రోడ్డపై పడ్డ గుంతలను పూడ్చేందుకు వందరోజుల ప్రణాళికలో తీసుకొని పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు కనెక్టివిటీ లేని ఏడు గ్రామాలకు తక్షణం రోడ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఎస్ఈని ఆమె ఆదేశించారు. పుణ్యక్షేత్రాలను అనుసంధానం చేసేలా టూరిజం సర్క్యూట్ ను సిద్ధం చేయాలని టూరిజం అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్వో ఏ పద్మజ అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.